మయూరి వీక్లీ
31 జూలై 92

"ఛీ— ఛీ... అదేంటే నీకా పాడుకోర్కె" శాంతి నీరజను అసహ్యించుకుంది.

'నా ప్రాణస్నేహితురాలవని, సిగ్గువిడిచి మనసులోంది చెప్పాను. అతన్ని చూస్తున్నప్పుడల్లా..." నీరజ చెప్పబోతుంటే మధ్యలోనే

"ఇంకాపు తల్లీ! వినలేకపోతున్నాను" చెవ్వులు మూసుకుంది శాంతి.

"పరిష్కారం చెప్పవా?" దీనంగా అడిగింది నీరజ.

# చెప్పేందుకే...

బొడ్డుపల్లి నారాయణమూర్తి

"దేనికి పరిష్కారం చెప్పమంటావు. నీ భర్త తాగొచ్చి నిన్ను కొడ్తున్నాడని— దానికి పరిష్కారం చెప్పమంటావా? యింకోదానితో కులుకుతున్నాడని— దానికి పరిష్కారం చెప్పమంటావా? ఆరాధనగా నిన్ను చూసుకునే భర్త— అతనికి అందం లేదా— సుందరరూపుడే కదా! మగతనానికేం తక్కువా— నువ్వే అనే దానివి కదా చంపేస్తున్నారని— మరి నీకేం తక్కువని— అతని మీదకు మనసెళ్లింది?" శాంతి కోపంగానే అంది.

"ఎందుకో కానీ— అతన్ని చూస్తుంటే— నా వల్ల కావట్లేదు శాంతి" అంది నీరజ.

"మాడ్డం మానేయ్" అంది శాంతి.

"అతని రూపం నా మనసులో..."

"తల్లీ! యిక ఆపు. నేను నీకేం చెప్పలేను కానీ— మా వారు వచ్చే టైం అయ్యింది..." శాంతి అంటుండగానే

"నన్ను వెళ్లి పొమ్మనేగా! నేనేం నీ వారి మీద మనసు పారేసుకోన్లే."

నీరజ అలా అనేసరికి శాంతి ఉలిక్కిపడింది.

"నిన్ను వెళ్లిపొమ్మని అన్లేదుగా! ఇంకేదైనా టాపిక్ మాట్లాడు" అంది శాంతి.

"నేను నీ దగ్గరకు వచ్చింది ఈ నా ఒక్క టాపిక్ మాట్లాడ్డానికే" అని నీరజ లేచిపోబోతుంటే—

"నీరజా! ఆలోచించుకో! ఒక్కసారి తప్పు చేస్తే— తర్వాత బాధపడేది నువ్వే. ముఖ్యంగా ఆడవాళ్లకు— అదీ మనలాంటి పెళ్లైన ఆడవాళ్లకు కొన్ని కట్టుబాట్లు వున్నాయి. వాటిని తెంచుకుంటే మనకు మిగిలేది అశాంతే" శాంతి చెప్పింది.

నీరజ పదినిమిషాలసేపు ఏదో ఆలోచిస్తూ మౌనంగా వుండిపోయింది.

నీరజ సోఫాలోంచి లేస్తూ" చాలా థాంక్స్ శాంతీ. మంచిచే చెప్పావు. నీ లాంటి స్నేహితురాలు దొరకటం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. వెళ్ళొస్తాను" అని చెప్పి అక్కడ్నుండి వెళ్లిపోయింది నీరజ.



పగలు. పన్నెండు గంటల సమయం. ఎయిర్ కండిషన్డు కావడం చేత బెడ్ రూమ్ అంతా చల్లగా వుంది. డబుల్ కాట్ మీద ఒంటి మీద నూలుపోగు లేకుండా నగ్నంగా— మత్తుగా శాంతి పడుకొని వుంది. ప్రక్కనే శశిధర్. తనూ అంతే. శాంతి ఒంటి మీద ముద్దులు వర్షం కురిపిస్తున్నాడు. శశిధర్ పెట్టే ప్రతి ముద్దుకీ శాంతి మూల్గుతూ ప్రతిస్పందిస్తుంది. ఆ ప్రతిస్పందనే శశిధర్‌ను మరింత రెచ్చగొడుతుంది. ఆ చల్లని గదిలో ఆ యిద్దరిలో వేడి లావాలా ప్రవహిస్తుంది. వాళ్లిద్దరు విడిచిపెట్టే వూపిరి వేడి ఆ గదిలో ఏ.సి. చల్లదనాన్ని తగ్గించేస్తుంది.

నాభి మీద శశిధర్ పెట్టే ముద్దుకి ఇంక శాంతి ఆగలేకపోయింది.

"కమాన్ శశిధర్ ఇంక ఆగలేను— ఆలస్యం దేనికి" అంది శాంతి.

ఆడదాని ఆ పిలుపుకి ఇంక ఏ మగాడు ఆగగలడు. పది నిమిషాలసేపు మన్మథసామ్రాజ్యాన్ని ఏలుకున్నాడు. యిద్దరిలో వేడి తగ్గడం ప్రారంభించింది. ఆ యుద్ధంలో యిద్దరూ అలసిపోయారు. ఒకరి కౌగిట్లో ఒకరు. కొద్దిసేపటి తర్వాత విడిపోయారు.

శశిధర్ బెడ్ మీద నుంచి లేచి డ్రెస్ వేసుకోబోతుంటే— "యింకోసారి— ప్లీజ్" అంది శాంతి. మరోసారి శాంతి సుఖాన్ని పొందింది.

శశిధర్ డ్రెస్ వేసుకున్నాడు. శాంతి కూడా చీర కట్టుకొని— శశిధర్‌ను గుమ్మం వరకూ సాగనంపటానికి మేడమెట్లు దిగుతుంటే హాల్లో కూర్చున్న యిద్దరు వ్యక్తుల్ని చూసి స్థాణువులైపోయారు. యిద్దరిలో భయం ప్రారంభమయ్యింది. హాల్లో సోఫాలో కూర్చున్న ఆ యిద్దరి వ్యక్తులు ఎవరో కాదు. శశిధర్ భార్య నీరజ. శాంతి భర్త మోహన్.

